




డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు స్థానిక 30వ డివిజన్ పరిధిలోని పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి నగర్‌లో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మాజీ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రారెడ్డి నగర్ ,తోట ఈ ప్రాంతంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటుకు, స్థానిక సమస్యల పరిష్కారానికి డివైఎఫ్ఐ సిఐటియుతో కలిసి ముందుండి పోరాటం చేసిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేటి యువతరం సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు బత్తల కృష్ణయ్య, దేవదాని సంపత్ కుమార్, రఫీ అహ్మద్, గౌస్ పీర, నయీమ్, మెట్టుకూరు శీనయ్య, హాజరత్తయ్య డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, రాజా ఉన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న మాదాల వెంకటేశ్వర్లు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

14,15 తేదీల్లో 36 గంటల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన 18 ఏళ్లుగా పేదలకు అనేక సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల కోసం దశల వారీగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని, ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ నెల 14,15 తేదీలలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించతలపెట్టి 36 గంటల ధర్నా కార్యక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపిఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా, వంటా వార్పు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆశాలకు పనిభద్రత లేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని,సంక్షేమ పథకాలు లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం కల్పించడం లేదని, ఆశాలకు ఆరోగ్యం బాగాలేక పోయినప్పటికీ,కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగాలేక పోయినా విధులు నిర్వహించాలని ఆంక్షలు పెట్టడం దారుణమన్నారు. ఆశాలకు మెటర్నిటీ సెలవులు పెట్టు కొనేందుకు ప్రభుత్వం అవకాశం లేకుండా చేసిందన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సైతం ప్రభుత్వం కల్పించలేదని వాపోయారు. ఒకవేళ మరణిస్తే ప్రభుత్వం కనీసం మట్టి ఖర్చులు అందజేయడం లేదన్నారు. రిటైర్మెంట్ అయిన తర్వాత శాలువా కప్పి సన్మానించి ఇంటికి పంపిస్తున్నారే తప్ప ఎటువంటి బెనిఫిట్స్ ప్రభుత్వం కల్పించకపోవడం శోచనీయమన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఈ నెల 14వ తేదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమానికి సిద్ధమవుతున్నామన్నారు. ఇప్పటికే పలు మార్లు దశల వారీగా ఆశాలు ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, సచివాలయ పరిధిలోని ఉద్యోగులు ఆశా వర్కర్ల శ్రమను దోపిడి చేస్తున్నారు. జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని,వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కోవిడ్ సమయంలో మరణించిన ఆశాల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని, కుటుంబంలో అర్హులైన వారికి ఆశా వర్కర్లుగా తీసుకోవాల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆశా యూనియన్ నాయకులు ఎస్ మధు సూధనమ్మ, భాగ్యరేఖ, రమణమ్మ, విజయలక్ష్మి, మేరి , ఎస్‌కె మహబూబ్‌జానీ, సులోచన, సుజాత, వై.పద్మజ, సురేఖ, సుప్రజ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, తదితరులు




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

ప్రజలను మోసగించిన మోడీ: సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు :ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను మోసగించారని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో దామా అంకయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. నల్లధనం బయట పెడతానని చెప్పి నోట్లు మార్పిడి చేసిన నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టారే తప్ప నల్లధనం బయట పెట్టలేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఎఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హుస్సేన్,ఎం లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కల్వకూరి హరిబాబు, శాఖా కార్యదర్శులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మ చారి, నీలి శెట్టి నరసయ్య, రవి, కోటేశ్వరరావు ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం వల్ల జనవాసాల మధ్య ప్రమాదం పొంచి ఉంది. మండలం లోని ఈదూరులో లోయర్ టెన్షన్ (ఎల్.టి) విద్యుత్ తీగలుతో ఉన్న విద్యుత్ స్తంభం తుప్పుపట్టి కూలేందుకు సిద్ధంగా ఉంది. రెండు రోజుల కిందట సంభవించిన మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ఈ విద్యుత్ స్తంభం కిందికి ఒరిగింది.దీంతో పొరపాటున ఎవరైనా చేయి ఎత్తితే విద్యుత్ తీగలు తగిలి ప్రాణా పాయం సంభవించే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని స్థానికులు విద్యుత్ సిబ్బంది దష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టిం చుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత ఎక్స్ గ్రేషియా ప్రకటించడం, విచారిం చడం కన్నా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.



కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం..!

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

44 ఏళ్ల తర్వాత కలుసుకున్న వైనం - మంత్రి 'కాకాణి'కి ఆత్మీయ సన్మానం



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - పొదలకూరు/నెల్లూరు

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు విద్యార్థి దశలోనే ఉంటాయి. తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి.. విద్యార్థులతో కలిసి ఆడిన ఆటలు... అవన్నీ మధురమైన క్షణాలు... మళ్లీ వాటిని గుర్తు చేసుకుంటూ 44 ఏళ్ల తర్వాత పొదలకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆ పూర్వ విద్యార్థుల బృందం ఆనందంగా గడిపింది. తమతో పాటు చదువుకున్న ఓ మిత్రుడు మంత్రి స్థాయికి ఎదగడంతో ఆయనను ఆత్మీయంగా సత్కరిం చుకున్నారు. ఈ ఘట్టం నెల్లూరులోని డిఆర్ ఉత్తమ్ హోటల్‌లో ఆదివారం జరిగింది.రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పొదలకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974–75 నుంచి 1978–79 సంవత్సరం వరకూ 6 నుంచి 10 తరగతి వరకు చదువుకున్నారు. ఆ సమయంలో ఆయనతో పాటు చదువుకున్న విద్యార్థులు ఆయనతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు రాష్ట్ర మంత్రి పదవి స్థాయికి ఎదగడంతో కాకాణి ని ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మిత్రులతో ఆనాటి మరపురాని, మధురమైన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బాల్యంలోని జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులేనన్నారు. తాను ఎల్లప్పుడూ బాల్య స్మృతులను గుర్తు చేసకుంటానన్నారు. విద్యతో పాటు వినయం , విధేయత, సంస్కారం వంటి సద్గుణాలు కలిగినప్పుడు ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం దక్కు తుందన్నారు. ఈ సందర్భంగా కాకాణి తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. తనతో కలిసి చదువుకున్న విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు.



పూర్వ విద్యార్థులు

ఆటో కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆటో కార్మిక సంఘం

నెల్లూరు : ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మూలాపేట ప్రాంతంలో ఆటో కార్మికుల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఎం.సుధాకర్ ఆటో కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారానే ఆటో కార్మికుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

ఈ- చలానాలు రద్దు చేయాలి

నవలాకుల తోట , 3వ మైలు ప్రాంతంలోని ఆటో స్టాండ్ కమిటీ ఆధ్వర్యంలో లైన్ ఆటో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ అజీజ్ పాల్గొని మాట్లాడారు. ఆటో కార్మికుల సమస్యలకు పరిష్కారం లభించాలంటే ఆటో కార్మికులందరూ ఐక్యపోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఉన్నత చదువులు అభ్యసించినప్పటికీ ఉద్యోగాలు రాకపోవడంతో ఎంతో మంది ఆటో కార్మికులుగా మారి తమ కుటుంబాలను పోషించుకుంటు న్నారన్నారు. అటువంటి ఆటో కార్మికులపై పోలీసుల వేదింపులు ఎక్కువైపోతున్నాయని, ప్రస్తుతం ఈ చలానాలు పేరుతో పోలీసులు వేదిస్తుంటే, ఆర్‌టివో అధికారులు మరో ప్రక్క మరో రకంగా వేదింపులకు గురిచేయడం సరికాదన్నారు. సిఐటియు నాయకులు సర్తాజ్, ఆటో స్టాండ్ కార్యదర్శి నీలకంఠం, ఉపాధ్యక్షులు నయుం భాయ్, వెంకన్న, అవినాష్, రాజా, మహిలక్ష్మి, ప్రసాద్, సింహాద్రి, రాజేష్ పాల్గొన్నారు.

పలువురు ఎస్ఐల బదిలీ

నెల్లూరు :జిల్లాలో పలువురు సిఐలను, ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదివారం ఉత్తర్వ్యాలు జారీ చేశారు. తొమ్మిది మంది ఎస్ఐలకు, ఆరుగురు సిఐలకు స్థానచలనం కలిగింది. ఇప్పటి వరకు విఆర్‌లో ఉన్న ఎం.అయ్యప్పకి కలువాయి పోలీసు స్టేషన్ ఎస్ఐగా నియమించారు. డిసిఆర్‌బిలో ఉన్న ఎస్ఐ ఎన్.క్రాంతి కుమార్‌ను దిశా పోలీసు స్టేషన్‌కు, బాలాజీనగర్ పోలీసు స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న కె.సుమన్‌ను వికెపాడు పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయగా, వికె పాడు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న పి.విజయ్ శ్రీనివాస్‌ను విఆర్‌కు పంపించారు. ఏ సాగరం పోలీసు స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న సి. సంతోష్‌కుమార్‌ను కలిగిరి పోలీసు స్టేషన్ ఎస్ఐగా, కలిగిరి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న ఎం. సూర్యప్రకాష్‌రెడ్డిని విఆర్‌కు పంపిస్తూ ఉత్తర్వ్యాలు జారీ చేశారు. కండలేరు పోలీసు స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న పి.అనూషాను ఎస్ఆర్ పురం పోలీసు స్టేషన్‌కు, దుత్తలూరు పోలీసు స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎన్ ప్రభాకర్‌ను చేజర్ల పోలీసు స్టేషన్‌కు, నెల్లూరు సిసిఎస్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న ఎం.ఉమాశంకర్‌ను దుత్తలూరు పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐగా పనిచేస్తున్న కె.రాములు నాయక్‌ను గుంటూరు రేంజ్ విఆర్‌కు పంపిస్తూ ఉత్తర్వ్యాలు జారీ చేశారు. బాపట్ల సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో సిఐగా పనిచేస్తున్న ఎల్.వీరనాయక్‌ను బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం విఆర్‌లో ఉన్న సిఐ ఎం.హేమరావును బుచ్చి సర్కిల్ పోలీసు స్టేషన్‌లో పోస్టింగ్ చేశారు. గుంటూరు రేంజ్ కార్యాల యంలో విఆర్‌లో ఉన్న సిఐ ఎం. రోశయ్యను నెల్లూరు ఎస్‌సి,ఎస్‌టి సెల్–1 పోలీసు స్టేషన్, సిహెచ్ కోటేశ్వర రావును నెల్లూరు సిసిఎస్ పోలీసు స్టేషన్ సిఐలుగా నియమించారు. గుం టూరు రేంజ్ కార్యాలయంలో విఆర్‌లో ఉన్న సిఐ టివి సుబ్బారావును నెల్లూరు డిసిఆర్‌బి సిఐగా బదిలీ చేశారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని పేడూరు పంచాయతీ కొలిదిబ్బ గిరిజన కాలనీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం క్షీణించిందన్నారు. దీంతో దోమలు విజంభించి సీజనల్ వ్యాధులు విజంభించే ప్రమాదాన్ని దష్టిలో పెట్టుకొని,కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య పనుల్లో భాగంగా మురుగు నీటి కాలువలను, ప్రధాన వీధులను శుభ్రం చేస్తున్నట్లు అయన తెలిపారు. మురుగు కాలువలు శుభ్రపరిచిన అనంతరం కాలువల్లో అలాగే నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండ చర్యలు తీసు కొంటున్నట్లు తెలిపారు. సర్పంచ్, కార్యదర్శి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



తిమ్మారెడ్డిపాలెంలో సందడి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో కోదండ రామ స్వామి దేవస్థానానికి అయోధ్య రామ మందిరం నుంచి స్వామివారి ఆహ్వాన అక్షింతలు, తలంబ్రాలు బియ్యం, కలశం తదితరాలను ఆదివారం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. గ్రామంలో మేళ తాళాలతో స్వాగతం పలికారు. గొప్ప ఊరేగింపుగా బయలుదేరి అన్ని వీధుల్లో తిరిగి దేవాలయంలోని స్వామివారి సన్నిధికి చేర్చారు. అయోధ్య రామమందిరంలో రాముని పట్టాభాషేకం ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని వీటిని గ్రామానికి పంపారని దేవాలయ కమిటీ సభ్యులు చెప్పారు. గ్రామ సర్పంచ్ కేశంరెడ్డి పద్మావతి,గ్రామ పెద్దలు కేశంరెడ్డి కృష్ణారెడ్డి,నీలం బ్రహ్మరెడ్డి,చల్లా రమణయ్య, పాల్గొన్నారు.



అక్షింతలు, తలంబ్రాలను అందుకుంటున్న గ్రామస్తులు

తహశీల్దార్‌పై విఆర్‌ఒల గుర్రు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆకారణంగా కస్సుబుస్సులా డుతున్న తహశీల్దార్ తీరుపై విఆర్‌ఒలు మనస్థాపానికి గురవుతున్నారు. తహశీల్దార్ లావణ్య అకారణంగా తమపై విరు చుకు పడుతున్నారని విఆర్‌ఒలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్వహి స్తున్న రీ–సర్వే ప్రక్రియ విషయంలో తహశీల్దార్ అనుసరిస్తు న్న వైఖరితో వీఆర్వోలు విస్తు పోతున్నారు. రైతులతో గ్రామ సభలు నిర్వహించకుం డా, రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా, ఫీల్డ్‌లోకి వెళ్లకుండా, ఆఫీసులోకి కూర్చొని చేపడుతున్న రీ–సర్వే ప్రక్రియ విషయంలోనే తహశీల్దార్, వీఆర్వోలకు మధ్య విబేధాలు పొడచూపినట్లు తెలిసింది. ప్రభుత్వం సూచించిన విధి విధా నాలను తహశీల్దార్ లావణ్య బేఖాతార్ చేస్తూ చేపడుతున్న రీ–సర్వే ప్రక్రియపై అటు రైతులు, ఇటు విఆర్వోలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పైగా తహశీల్దార్ ఉపయోగించే పరుషపదజాలం జీర్ణించుకోలేక కొందరు విఆర్‌ఒలు చేసేదిలేక విధిలేని పరిస్థితుల్లో సెలవుపై వెళ్లిపోతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా పారదర్శకత పాటించకుండా సాగుతున్న రీ–సర్వే ప్రక్రియపైనా విమర్శలు విని పిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరముందని చెబుతున్నారు.

ఎపికి జగన్ ఎందుకు కావాలంటే...

షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-కందుకూరు

తుపాన్ కారణంగా వాయిదాపడ్డ ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం షెడ్యూల్ ను తిరిగికందుకూరు అర్బన్ పరిధిలో మళ్లీ ప్రకటించారని జెసిఎస్ కో ఆర్డినేటర్ కిశోర్ తెలిపారు. షెడ్యూల్ ప్రకటించిన విధంగా కోటు వారి స్ట్రీట్ 2 సచివాలయం 11న సోమవారం ప్రారంభమవుతుందన్నారు. బిలాల్ నగర్ సచివాలయంలో 12న జరుగుతుందనాన్రు. ఐ.యస్ రావు నగర్ సచివాలయలో 13న జరుగుతుందన్నారు. 14న గురువారం సుల్తాన్ మొహిద్దిన్ నగర్ సచివాలయంలో జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాలను సచివాలయం కన్వీనర్లు గహ సారథులు, వాలంటీర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.

అట్టహాసంగా 'స్పోర్ట్స్ మీట్'



ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

కృష్ణచైతన్య విద్యా సంస్థల స్పోర్ట్స్ మీట్ ఫైనల్ ఆదివారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఆ విద్యా సంస్థల చైర్మన్ ఆర్ వి కష్ణారెడ్డి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్స్ అతిథులకు గౌరవ వందన చేశారు. అనంతరం ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒలంపిక్ జ్యోతిని వెలిగించారు. ఫైనల్స్ క్రీడలను ప్రారంభించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న కష్ణ చైతన్య జూనియర్ కళాశాల ఇంటర్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విద్యార్థులకు కోకో, కబడ్డీ, క్యారమ్స్, చెస్, క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్ వి కష్ణారెడ్డి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. గత 26 ఏళ్లుగా కష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతో క్రమశిక్షణతో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు క్రడీల్లోనూ రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతోపాటు పాటు శారీరక దఢత్వం లభిస్తుందన్నారు. తమ సంస్థల్లో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. కష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి, కళాశాలల డీన్ లు శిరీష్, రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, రాంగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్స్,అధ్యాపక సిబ్బంది ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




జ్యోతి వెలిగిస్తున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

చిరు వ్యాపారులపై వసూళ్ల దందా

రోజుకు రూ 200 కట్టాల్సిందే.. - లబోదిబోమంటున్న వ్యాపారులు

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వారిది. రోడ్లపై వ్యాపారం చేసుకోవడం వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తుంటారు. అటువంటి వారిపై వసూళ్ల దందా మొదలుపెట్టారు. కార్పొరేషన్ సిబ్బంది అంటూ రోజుకు రూ. 200 కట్టాల్సిందేనని వారిపై భారం మోపుతున్నారు. నెల్లూరు పట్టణం నడిబొడ్డున ఉన్న కూరగాయల మార్కెట్ పక్కన రోడ్ల పైన చిరు వ్యాపారులు వ్యాపారం కొన సాగిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి మొదలుకొని పగలు 7 గంటల వరకూ చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు వారు తెచ్చుకున్న కూరగాయలు, ఇతర వస్తువులు అమ్ముకుంటారు. అటువంటి వారిపై కార్పొరేషన్ సిబ్బంది అంటూ రోజుకు 200 రూపాయలు చెల్లించాల్సిందేనని, ఓ రసీదు అందించి వసూళ్ల దందా చేస్తున్నారు. ఆ ఆ రసీదు పై ఎటువంటి అధికారి సంతకం గానీ, ముద్ర గానీ లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అధికారికంగానా లేక అనాధికారికంగానా వసూలు చేసేది అని చిరు వ్యాపారులు లబోది బోమంటున్నారు. రోజుకు రూ. 200 ఎలా చెల్లించాలని వాపో తున్నారు. నిద్రపో కుండా వ్యాపారం చేసుకుంటే రూ. 200 వస్తాయని, ఒక్కొక్కసారి అవి కూడా రాని పరిస్థితి ఉండదని వారు చెబుతున్నారు. ఇలా వసూళ్లు చేయడంపై సర్వత్రా విమర్శలు వి ని వి న స్తు న్నా ం ు . అధికారుల స్పందించి వసూళ్ల దందాపై పరి శీలించి తగు చర్యలు తీ సు ు కో వా లి న కోరుతున్నారు.



ముద్ర, అధికారి సంతకం లేని రశీదు

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 7వ వార్డులో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, విక్కిరాలపేట రోడ్డు, ప్రతిభ డిగ్రీకాలేజీ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ముస్లిముల ఇళ్లకు వెళ్లి పార్టీ మినీ మేనిఫెస్టోను వివరించారు. ముస్లిములు ఆప్యాయంగా నాగేశ్వరరావుని ఇంటికి ఆహ్వానించి సమస్యలు చెప్పుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు ముస్లిముల పక్షపాతి అని, మైనారిటీ కుటుంబాల అభివద్ధే లక్ష్యంగా దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, ఇమామ్, మౌజం లకు జీతాలు ఇంకా అనేక పథకాలు అమలు చేశారని నాగేశ్వరరావు వారికి గుర్తు చేశారు. ముస్లిం సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా చూడడం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు నిలిపివేయటం తప్ప ఏమి చేయలేదని నాగేశ్వరరావు విమర్శించారు. 7వ వార్డులో నాలుగు నెలల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువ అప్పుడే దెబ్బతిన్న విషయాన్ని స్థానికులు తెలపగా నాగేశ్వరరావు పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకుడు యూనస్ ఇంట్లో జరిగిన దువా కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొనగా, మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, వహీద్, జమీర్, ఖలీల్, బాషావలి, అస్మత్ భాయ్, ఖుద్దుస్, ఫరీద్, కోటేశ్వరరావు, అల్లం వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, చంటి, జియావుద్దీన్, కరిముల్లా, ఫాజిల్, గౌస్ బాషా, మహమ్మద్ అలీ, డాక్టర్ ఖాదర్ బాషా, సలాం, ఫిరోజ్, ఖలీల్, సయ్యద్ బాబు, బాషా, సుభాని, షఫీ, వలి, ఖాదర్ వలీ, నాయబ్ రసూల్ నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య ఉన్నారు.



ఇంటూరికి ఘన స్వాగతం పలుకుతున్న ముస్లిములు

ఆకట్టుకున్న గాయకుల సమ్మేళనం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :రాగాల పల్లకి ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నెల్లూరు రేబాలవారి వీధి లోని సుస్వర వరల్డ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం కళా వేదికపై వివిధ జిల్లాలకు చెందిన గాయనీ గాయకులు సమ్మేళనం ఘనంగా జరిగింది. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ సంగీతంతో సర్వ రోగాలు మాటు మాయం అవుతాయన్నారు. డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు ఇచ్చే నిజమైన బహుమతి ప్రోత్సహం ఒక్కటేనని, అటువంటి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రచయిత కె.మురళీమోహన్ రాజు, గ్రూప్ అడ్మిన్ రాహుల్ బాబు, లక్ష్మణ్ రాజు, పి.కష్ణవేణి,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాలకు గాయనీ గాయకులు ఉన్నారు.




పార్టీ విజయం కోసం శ్రమించాలి : జనసేన

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : జనసేన బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా శ్రమించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం నగరం లోని జనసేన జిల్లా కార్యాల యంలో డివిజన్ ఇన్‌ఛార్జిలు ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ జనసేన విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మంచి మెజారిటీ తీసుకు రావాలని కోరారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయని, ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. తొలుత 8వ డివిజన్ ఇంఛార్జిగా గల్లా లోకేష్ ను నియమించారు . ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శులు కాంతర్, కరీం, నగర డివిజన్ ఇంచార్జులు , నగర నాయకులు ఉన్నారు.

చంద్రబాబు దృష్టికి పంట నష్టం వివరాలు

ప్రజాశక్తి-కందుకూరు : తుపాన్ తాకిడికి నష్టపోయిన రైతులను పరామర్శిస్తున్న నారా చంద్రబాబు నాయుడును కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం మర్యదపూర్వకంగా కలిశారు. తుఫాను ప్రభావంతో కందుకూరు నియోజకవర్గంలో సుమారు 500 హెక్టార్లలో పంటలు దెబ్బతిని రైతులు నష్టపో యారని నాగేశ్వరరావు చెప్పారు. పంట నష్టం వివరాలను చంద్రబాబుకు అందజేశారు. సోమశిల ప్రాజెక్టు నుంచి నీళ్లు సక్రమంగా రాకపోవడంతో రాళ్లపాడు రిజర్వాయర్ కింద వరి సాగు ప్రశ్నార్ధకంగా మారిందని నాగేశ్వరరావు వివరించారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న ఇంటూరి

సెమీ క్రిస్మస్ వేడుకలు

కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఉప్పు చెరువు ప్రాంతంలో ఉన్న హోలీ ప్రేయర్ చర్చిలో ఆదివారం 7వ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి కుడుముల సామ్యేల్ కేక్ కట్ చేసి క్రీస్తు పుట్టుక గురించి సందేశమిచ్చారు. అనంతరం దాతలు అందజేసిన దుప్పట్లను ఆయన చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేసినట్లు సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్ తెలిపారు. మైత్రేష్, కుడుముల ఎస్తేరు రాణి ఉన్నారు.

పిల్లల అకౌంట్‌లో రూ.వెయ్యి జమ



ప్రజాశక్తి-కావలి

స్థానిక వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 28 మంది పిల్లలకు ఆదివారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల భవిష్యత్తు అవసరాల నిమిత్తం వారి పేర్ల మీద పోస్టాఫీసు నందు ప్రతి నెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. సంస్థ సంరక్షణలో ఉన్న శివ నాగేశ్వరికి ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి పట్టణం ఉషా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ బి సతీష్ – డాక్టర్ పి ఉషారాణి, సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, విశ్రాంత బిసి సంక్షేమాధికారి షేక్ ఖాదర్ భాషా, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథులు డాక్టర్ బి సతీష్– డాక్టర్ పి ఉషారాణి దంపతుల మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా 28 మంది పిల్లల్ని సంరక్షించడం అభినందనీయమని తెలిపారు. 28మంది పిల్లల్లో ఒక బిడ్డకు మేము సంరక్షణ అందిస్తున్నామని తెలిపారు. పిల్లలందరూ ఎంతో క్రమ శిక్షణతో చదువుకోని ఉన్నత శిఖరాలకచేరుకోవాలని తెలిపారు. ఎమ్ అజిత్ బాబు, షేక్ ఖాదర్ భాషా, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేద పిల్లల సంరక్షణ, విద్య వైద్యం విభాగం మొదలు పెట్టిన నాటి నుంచి నేటికి15నెలలుగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పిల్లల్ని దత్తత తీసుకోని ప్రతి నెలా సహాయం అందజేస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ – రాధ దంపతులకు, సామ్ సదాప్స్– అముద సదాప్స్ దంపతులకు, డాక్టర్ బి సతీష్ – డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ పి శ్రీధర్ – డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ – డాక్టర్ టి మాధవి లత దంపతులకు, డాక్టర్ పి పద్మజ, డాక్టర్ బెజవాడ వినీల్ – డాక్టర్ బెజవాడ సాల సదాప్స్ దంపతులకు , బి పి యస్ అధినేత బెజవాడ ప్రకాష్ – శకుంతలమ్మ దంపతులకు, పాద్రర్తి.వెంకటేశ్వర్లు – ప్రమీల దంపతులకు, ఎమ్ నితిన్ కుమార్ – నిఖిల దంపతులకు, డాక్టర్ ఎమ్.జ్వాన్నేష్ రెడ్డి – శౌరీలు దంపతులకు, చిన్నారి దాత కె సంజనా క్రిష్ణలకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం



ప్రజాశక్తి-కావలి : స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా ప్రపంచమానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ పి జానకి రామ్ పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ హక్కుల ఆవశ్యకత మానవ హక్కుల ఆవిర్భావం, హక్కులు బాధ్యతలు అనేవి ఒకనాణానికి బొమ్మ బొరుసు వంటివని పేర్కొన్నారు. అనంతరం మానవ హక్కులు, వినియోగదారుల ఫోరం నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ పైడి కాంతారావు మాట్లాడుతూ ఈ మానవ హక్కుల ఆవశ్యకతను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న గుర్తించడం జరిగిందన్నారు. ఆ రోజు నుండి ఈ మానవ హక్కులను జరుపుకుంటున్నట్లు తెలిపారు.రాజనీతిశాస్త్ర అధ్యాపకులు బైనబోయిన మోహన్‌రావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నత వర్గాలకు చెందిన వారు తాము అందరికంటే ఉన్నత వర్గానికి చెందిన వారమని అనే దురహంకారం మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందన్నారు. సమాజంలో ప్రభుత్వాలున్ని చట్టాలు చేసినప్పటికీ వ్యక్తుల్లో మానసికంగా మార్పు వచ్చినప్పుడు మాత్రమే అవి సార్థకమవుతాయని తెలిపారు. అర్థశాస్త్ర అధ్యాపకులు మాధవరావు మాట్లాడుతూ వ్యక్తుల మధ్యజాతి, మత, కుల వివక్షత ఉండరాదని దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా జాతి వివక్షత కోసం పోరాటం చేశారని తెలిపారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు షేక్.రఫీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మంచి పాలకులను ఎన్నుకోవాలని తెలియ జేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు


ప్రజాశక్తి-అనంతసాగరం : అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అనంతసాగరం బిట్ -1, చిలకల మర్రిలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి అధికారిణి ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయి ఉండాలని, 2023 జూలై 1 నాటికి 21 సంవత్సరంలో నిండి 35 సంవత్సరాలలోపు వారై ఉండాలన్నారు. స్థానిక వివాహిత మహిళ ఉండాలని, అవివాహితులు అనర్హులని, ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్ అనుసరించి జరుగుతుందన్నారు. ఆ ప్రాంతంలో ఏ కులానికి సంబంధించి ఖాళీగా ఉందో ఆ కులానికి చెందిన వారు అర్హులన్నారు. 10వ తరగతి పాస్ కాపడిన వారు లేనిచో తదుపరి కులం వారు అర్హులని తెలిపారు. దరఖాస్తులను గ్రామ వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చేయాలన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



ప్రజాశక్తి-కావలి : స్థానిక నవవికాస్ సెంటర్‌లో ఆదివారం డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే బియ్యం, సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కావలి పాతవూరు రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మేఘనాద్ చౌదరి మాట్లాడుతూ డి.ఆర్. గొప్ప దార్శనికుడు అని, ఆయన ఎంతో ముందు చూపుతో కళాశాలలు స్థాపించినందు వల్ల ఎందరో పేదలు, బలహీన వర్గాలు ఇక్కడ చదువుకుని ఉన్నత స్థానాలలో ఉన్నారని, అదేవిధంగా డి.ఆర్. పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో సేవాస్ఫూర్తి నింపడం మరీ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్‌రెడ్డి, సేవాసమితి చైర్‌పర్సన్ దొడ్ల ఆదిలక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, జె.బి.కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు సామగ్రి పంపిణీ



ప్రజాశక్తి-కావలి : స్థానిక కాలేరికుంట గిరిజన కాలనీలో తుపాన్ కారణంగా నష్టపోయిన 10 కుటుంబాలకు ఆదివారం కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తక్షణ సహాయ సామగ్రి పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సెర్వ్ బృందం, టీమ్ సేవియర్స్ గుడిసెలపై టార్పాలిన్ పట్టలు కప్పి, రిలీఫ్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవి ప్రకాష్ మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ కారణంగా మునకకు గురై పునరావాస కేంద్రాలలో ఉన్న గిరిజన కుటుంబాల వారికి రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ, జిల్లా శాఖల సహకారంతో టార్పాలిన్ పట్టలు, హైజిన్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజులలో ఇతర గిరిజన కాలనీలకు కూడా సహాయ సామగ్రి అందిస్తామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, హరి నారపరెడ్డి, స్వర్ణలత, ప్రసాద్, టీమ్ సేవియర్స్ సభ్యులు ప్రణీత్, కీర్తి, సౌందర్య, వినీల్, రెడ్‌క్రాస్ సామజిక అత్యవసర స్పందన వలంటీర్స్ (సెర్వ్) విభాగం సభ్యులు మధుసూర్య, సాయికుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కోలనులో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద పేడూరు గ్రామానికి చెందిన నట్రంభాకం సురేష్ (38) తండ్రి పోలయ్య, చెందిన వ్యక్తి దేవస్థానం కొలనులో మృతి చెందారు. మృతుడు సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం అమ్మవారి దర్శనానకి అమ్మవారి దేవస్థానం వచ్చారు. దేవస్థానం వద్ద ఉన్న కోనేరులో కుటుంబ సభ్యులతో స్థానం చేసే క్రమంలో సురేష్ అనే వ్యక్తి గల్లంతయ్యారు. గజ ఈతగాళ్లు సుమారు 2:30 గంటల గాలింపు చర్యలు చేపట్టిన తరవాత సదరు సురేష్ మృతదేహం లభ్యమయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోనేరుకు చుట్టూతా ఫెన్సింగ్ లేకపోవడంతో ఈ ప్రామాదం జరిగిందని స్థానికులు తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జికొండారెడ్డిపల్లి సచివాలయం పరిధి కొత్తపల్లి గ్రామంలో ఊరికి తూర్పున బాలిబోయినవారి నాగర్పమ్మ దేవాలయం దగ్గర కొండ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మూలే వెంకటేశ్వర్లు పొలంలో ఆదివారం విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల మేరకు.. ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు కరెంటు స్తంభాలు కింద పడటంతో వైర్లు కిందికి అలాగే ఉండిపోయాయి. వైర్లు పైకి లేపకపోవడంతో ప్రమాదం జరిగిందని గేద యజమాని చెబుతున్నారు. గేదె విలువ రూ.లక్ష ఉంటుందని యజమాని కుమ్మితి వెంకటేశ్వర్లు రెడ్డి తెలియజేశారు.

సమిష్టితో సాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



కనుపూరు ఇరిగేషన్ వద్ద పరిశీలిస్తున్న మేకపాటి

గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన వర్షాలతో కనుపూరుపల్లి వద్దనున్న లిఫ్ట్ ఇరిగేషన్ కొంత దెబ్బతిందని, రైతులు, వైసిపి నాయకులు ఈ విషయమై తమ దృష్టికి తీసుకురావడంతో రైతుల భాగస్వామ్యానికి తోడు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం, జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేసిన నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులు నిర్వహించడం జరుగుతుందని, దాంతో రైతుల సాగునీటి సమస్యలు పరిష్కారం కానున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కనుపూరుపల్లి సమీపంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలసి పనులను పరిశీలించిన ఎంఎల్ఎ మేకపాటి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం రైతులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కనుపూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనుల విషయమై తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సుమారు 1400 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు సమిష్టి భాగస్వామ్యంతో ముందుకొచ్చినట్లు వివరించారు. కనుపూరు పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ కోసం రూ.15లక్షల వరకు ఖర్చు అవుతుం దని, రూ.5లక్షలు రైతుల భాగస్వామ్యంతో పాటు ఎడిఎఫ్ ద్వారా రూ.5లక్షలు అందచేసినట్లు, మరో రూ.5లక్షలు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేయించి పునరుద్ధరణ పనులు పూర్తి చేయించనున్నట్లు వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురిశాయని, గతంలో జరిగిన ఐఎబి సమావేశంలో డెల్టాకు మాత్రమే నీటిని విడుదల చేస్తారని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. దాంతో అన్నమయ్య ప్రాజెక్ట్, సోమశిల జలాశయం మిగులు జలాల ద్వారా సోమశిల ఉత్తర, దక్షిణకాలువల ద్వారా నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం వరకు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ రైతాంగ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి నీటి విడుదలకు అనుమతులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నామన్నారు. సోమశిల జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో భారీ వర్షాలు కురిసి నియోజక వర్గానికి మేలు చేకూర్చిందని వివరించారు. సోమశిల జలాశయంలో 34 టిఎంసిల నీరు నిల్వ ఉందని, ఆ నీటిని కావలి, కనుపూరు కెనాల్స్, డెల్టాలకు అందించాల్సి ఉందని, ఇందుకోసం అందరం సమన్వయంతో అవసరమైన మేరకే సాగునీటిని వినియోగించేలా చర్యలు తీసుకుందామన్నారు. నియోజక వర్గంలో రైతాంగం కోసం జనవరిలో ఎడిఎఫ్ ద్వారా వ్యవసాయ సమీక్ష నిర్వహించి రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి మర్రిపాడు రైతాంగం కోసం హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసే విధంగా మేనిఫెస్టోలో పెట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్న మేనిఫెస్టోలో పెడితే తప్పక నెరవేరుస్తారని ప్రజలందరికీ నమ్మకం ఉందని, నియోజకవర్గం మొత్తం రైతాంగానికి నీటిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, బట్టేపాడు పిఎసి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వాసుపల్లి లక్ష్మిరెడ్డి, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, గడ్డం శ్రీనివాసులు, రాజా, తదితరులు ఉన్నారు.

నాన్‌డెల్టాకు సాగునీరందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న పులిగండ్ల శ్రీరాములు

సోమశిల నీటిని నాన్ డెల్టా ప్రాంతానికి అందించి మెట్ట రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎపి రైతుసంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ సోమశిల జలాశయంలో నిల్వ ఉన్న 36 టిఎంసిలు దాటిందని మరో 5 టిఎంసిలు వచ్చే అవకాశం ఉందన్నారు. జలాశయ పరిధిలోని చెరువుల్లో నిల్వను దృష్టిలో ఉంచుకుంటే మెట్ట కాలువలకు నీటి విడుదలకు ఆయన అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వెంటనే కాలువలకు నీటిని విడుదల చేయాలని వీరు డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగలి పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, అనంతసాగరం సిపిఎం కార్యదర్శి, ఎస్.కె.అన్వర్ భాషా, ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి దేవీర్ రాజు, మర్రిపాడు పట్టణ కార్యదర్శి రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో పద్మావతికి పతకాలు





ప్రజాశక్తి-కావలి : డిసెంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహిస్తున్న 42వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో, కావలికి చెందిన వెటరన్ క్రీడాకారిణి డాకారపు పద్మావతి రెండు బంగారు, ఒక వెండి పతకాన్ని సాధించారు. 50 సంవత్సరాల విభాగంలో పాల్గొన్న పద్మావతి హేమర్ త్రో, డిస్కస్ త్రో లో బంగారు, త్రిపుల్ జంప్‌లో వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, తనకు శిక్షణ ఇచ్చిన విశ్రాంత వ్యాయమ అధ్యాపకురాలు కోటేశ్వరమ్మ, ప్రోత్సహించిన రెడ్‌క్రాస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధ్యతలను తప్పకుండా పాటించాలి



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ప్రజాశక్తి-ఉదయగిరి : తమకు ఒప్పచెప్పిన బాధ్యతలను క్లస్టర్ బూత్ ఇన్‌ఛార్జిలు తూ.చా. తప్పకుండా పాటించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆయన స్వగృహంలో మండల క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇన్‌ఛార్జి బూత్ ఇన్‌ఛార్జులు వారికి ఒప్పుచెప్పిన బాధ్యతలను తూ.చా. తప్పకుండా పాటించాలని ఓటరు వెరిఫికేషన్ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. 2024లో రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాబోయే రోజులు ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్ రియాజ్, మా భాషా, హజరతయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వంలోని మూలకాలపై అవగాహన



ప్రజాశక్తి-ఉదయగిరి : విశ్వంలోని మూలకాలు అనే అంశంపై డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆదివారం స్థానిక షాదీ మందిర్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ అధ్యక్షతన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి సైన్సు ఫిజిక్స్ బయాలజీ కెమిస్ట్రీ సోషల్ కలిపి క్షుణ్ణంగా 50మంది ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులకు వివరించడానికి చాలా విషయాలు క్లుప్తంగా ఉన్నాయంటు ఉపాధ్యాయులు ప్రతిస్పందించారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం వైపు విశ్వంలోని మూలకాలు అనే అంశం ఉపయోగపడుతుందని పాల్గొన్న ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా జరిపేందుకు కమిటీ నిర్ణయించిందన్నారు. అలాగే జెవివి మండల కమిటీ నియోజకవర్గ కమిటీ సభ్యులు విజ్ఞాన అభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ బాషా, పూర్వ అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు రామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, కోశాధికారి మార్యాచలం జిల్లా లెక్చరర్ కమిటీ అధ్యక్షులు చెన్నకేశవులు, జిల్లా బాధ్యులు శ్రీనివాసులు రెడ్డి, పోలయ్య, సీనియర్ నాయకులు వైవి సుబ్బయ్య, డాక్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి



ప్రజాశక్తి కోవూరు : పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎస్ఐలు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్కరించాలని కోవూరు సిఐ డి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కోవూరు సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన ఎస్ఐలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో గస్తీలు పెంచి ఎక్కడా కూడా దొంగతనాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై దృష్టి సారించి బ్రీత్ అనలైజర్తో కేసులు నమోదు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో పరిష్కరించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ట్రైనీ డిఎస్‌పి హేమలత, ఎస్ఐలు, రంగనాథ్ గౌడ్, వీరేంద్రబాబు ఉన్నారు.

ఒపిఎస్‌ను అమలు చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, యుటిఎఫ్ ఎన్నికల పరిశీలకులు మోహన్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్‌గా మార్చడం సరికాదన్నారు. ఈ గ్యారెంటీ పెన్షన్ వల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయని, కాబట్టి కాంట్రిబ్యూషన్ లేని పెన్షన్ కోరుకుంటున్నారన్నారు. ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకొని ప్రయివేటీకరణ వైపు మొగ్గు చూపుతున్నాయన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ విద్యారంగ పరిరక్షణకు పోరాడుతుందన్నారు. అనంతరం యుటిఎఫ్ మండల నూతన కమిటీలో మండలగౌరవ అధ్యక్షులుగా ఐ.భాస్కర్, మండల అధ్యక్షులుగా పి.విజయ భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, అసోసియేట్ అధ్యక్షులు జి.వి.సుబ్బారెడ్డి, మరియమ్మ, ట్రెజరర్ ఎస్ వెంకటయ్య, కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి జె.పద్మ, హైస్కూల్ బాధ్యులు తిరుపతి, జిల్లా కౌన్సిలర్లుగా యు తిరుపాలు, దావూద్, జి సాంబశివారెడ్డి, ఈ రమేష్, అపర్ణ, టిసి వెంగయ్య, మండల కార్యదర్శులు మునాఫ్, వెంకటసుబ్బయ్య, ఆర్ మస్తాన్ రెడ్డి, బి వెంగయ్య, ఎస్.కె.చాన్‌బాషా ఆడిట్ కన్వీనర్లు రంగనాయకులు కే శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు రసూల్, సీనియర్ నాయకులు నాయబ్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు నియోజకవర్గాన్ని అందరి సమిష్టి సహకారంతో సమగ్రాభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధికారెడ్డి నివాసంలో ఆత్మీయ సమావేశంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి ఆయన కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి సేవ చేసుకోవాలని తపన ఉన్న ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసుకుని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు ప్రయివేట్ భాగస్వామ్యంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎడిఎఫ్ ద్వారా ఈ సంవత్సర కాలంలో అభివృద్ధి పనులు నిర్వహించామని, పార్టీలకు అతీతంగా దానిద్వారా నిరాంతరాయంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రైతులు సుభిక్షంగా ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని, మెట్ట నియోజక వర్గమైన ఆత్మకూరు రైతాంగం కోసం సోమవారం సోమశిల జలాశయం ఉత్తరకాలువ ద్వారా నీటిని విడుదలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఉత్తరకాలువ పరిధిలోని రైతాంగం నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమశిల జలాశయంలో నీరు లభ్యత తక్కువగా ఉందని, రైతాంగం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృథాను అరికట్టి తమ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, రాజశేఖర్, కిషోర్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు, తోడేటి మణి పాల్గొన్నారు.



'వై ఎపి నీడ్స్ జగన్' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం-3 పరిధిలో సోమవారం 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మరోసారి వైసిపికి ఓటు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఓబుల్ రెడ్డి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిపోయిన శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరి హరి, అబ్రహం పాల్గొన్నారు.

గాంధీ ఆశ్రమంలో వనభోజనాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యనిర్వాహకులు శానంపుడి సుబ్బనాచారి ధర్మపత్ని సుజాతల అధ్వర్యంలో పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో కార్తిక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్వతి పరమేశ్వరులు కళ్యాణం అత్యంత వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు సిటీ శాసనసభ్యులు పి.అనిల్ కుమార్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, పొణకా కనకమ్మ విగ్రహాలకు ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో, మహాత్మా గాంధీ నడయాడిన ప్రదేశంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం జరిపి వనభోజనాలు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. గాంధీ ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఆశ్రమంపేరు నలుదిశాల వ్యాపించాలని ఎంతోమంది సందర్శకులు ఆశ్రమాన్ని సందర్శించాలని కోరారు.ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం సుమంత్ రెడ్డి, గంపల మంజుల, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో వైసిపి నాయకుల సందర్శన




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రానున్న ఎన్నికలలో ప్రజా మద్దతుతో భారీ మెజార్టీతో గెలుపొంది ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ సిఎం కావాలని కోరుతూ ఆత్మకూరు పట్టణానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు ఆదివారం వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయలో సందర్శించారు. ఇడుపులపాయలో మహానేత వైఎస్ఆర్ సమాధిని సందర్శించినట్లు వారు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, నౌషాద్ బేగం, కామాక్షయ్య నాయుడు, శివ కోటారెడ్డి, గందల్ల వేణు, తిరుపతమ్మ, నాయకులు సయ్యద్ జమీర్, ముజీబ్, కొప్పోలు చిన్నపరెడ్డి, టి.వెంకటేశ్వర్లు, చైతన్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ విజయ్‌శ్రీనివాసులు బదిలీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు మండల ఎస్ఐ విజయ్ శ్రీనివాసులు నెల్లూరు విఆర్ కు బదిలీ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వరికుంటపాడు ఎస్ ఐ గా నెల్లూరు బాలాజీ నగర్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న కే. సుమన్‌ను వరికుంటపాడు ఎస్ఐగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వరికుంటపాడు ఎస్ఐ ఆగడాలు, వసూళ్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలు బదిలీ అవడంతో హర్షం వ్యక్తం చేశారు.

చెవిటి మిషన్లు అందజేత



ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల ట్రస్ట్ సహకారంతో ఉచితంగా వంద ఖరీదైన చెవిటి మిషన్‌లను ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు కాకర్ల సురేష్ పంపిణీ చేశారు. ఆదివారం వింజమూరు మండల కేంద్రంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాధపడుతున్న వారి కోసం అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య సేవలు అందించడానికి మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. నియోజకవర్గం నలు మూలలు నుండి చెవి ముక్కు గొంతు వైద్యం నిమిత్తం మెడికల్ క్యాంపుకు 300మందికి పైగా విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకోగా వీరిలో వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించి రూ.5వేలు ఒక్క మిషన్ విలువ కలిగిన చెవిటి మిషన్లను 100కి పైగా ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాధాకృష్ణ, కాకర్ల ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, చంద్ర మౌళి, డబ్బుగుంట బుజ్జయ్య, కొండా రెడ్డి, మద్దూరి శ్రీనివాసుల రెడ్డి, తోకల మాల్యాద్రి, తలపనేని మధు, గంటా అశోక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-కావలి : కావలి బ్రాహ్మణ మహా సంఘం తరపున 10వ కార్తీక వన సమారాధన ముసునూరు సాయిక్షేత్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది. 11 గంటల నుండి ఒకటిన్నర వరకుశివపార్వతుల కళ్యాణం, గుండా పంతుల రామసుబ్రహ్మణ్య శర్మ నెల్లూరు వారితో అతి వైభవంగా చేపట్టారు. ప్రత్యేక అతిథిగా నందనవనం శ్రీనివాసరావు గుంటూరు వారిచే కాశీ మహా క్షేత్రం వైభవం గురించి ఉపన్యాసించారు ముఖ్య అతిథులుగా శేషగిరి రావు,అఖిల భారత బ్రాహ్మణ కళ్యాణ ఉపాధ్యాయ వివాహ సమాచార కేంద్రముల సంఘ చైర్మన్, వివాహ పరిచయ వేదిక తిరుపతి, ద్వైతా రామమూర్తి, పరిచయ వేదిక కన్వీనర్‌లు పాల్గొన్నారు.